## మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

గణపురం, మార్చి 6 : మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నదని జడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురం, అప్పయ్యపల్లి, కొండాపూర్ గ్రామాల్లో 35 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విడిదినేని అశోక్, నాయకులు కుమారస్వామి, చోటే మియా, రమేశ్, శ్రీకాంత్, రవి, రామేశ్వర్ రావు, శ్రీనివాస్, కుమారస్వామి, రవి, రాజి రెడ్డి పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఆర్డీవో

చిట్యాల, మార్చి 6 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలు గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ బూత్‌లను భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ బుధవారం పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. అనర్హులను ఓటరు జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ మొయినుద్దీన్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Mulugu Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Ajmeera Sajjan S/o Kasna Resident of Pathipally, Mulugu, Mulugu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

Open Plot No. 97 to an extent of 150.00 Sq.yds or 126.00 Sq.mts and in Sy.No. 10/A/ఇ situated at Pathipally Village of Mulugu Mandal of Warangal District Presently Mulugu District within the limits of Grampanchayath Pathipally Village and SRO Mulugu is bounded by East: Land of Vendor, West: 25 Fts Road, North: Plot No. 96, South: Plot No. 96.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

### PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Mulugu Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Narala Laxmi W/o Mahender Resident of Ramaraopally, Venkatapur, Mulugu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that piece and parcel of Residential house with open place bearing GP Door No. 2-52/2, Consisting of having a total built up area of 750.00 Sq.fts of GI Sheet roof to an extent of 266.66 Sq.yds equivalent to 222.92 Sq.mts situated at Ramaraopally village and Adavirampur, Venkatapur Mandal of Mulugu District within the limits of Grampanchayath Ramaraopally Village and SRO Mulugu is bounded by East: GP Road, West: House of Nimmani Ramarao, North: Gurrampet Road, South: House of Narala Devender.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

# అధికారులు ప్రజల కోసం పనిచేయాలి

- **యువత, మహిళల ఉపాధికి పాటు పడాలి**
- **అన్ని శాఖల అధికారులు జట్టుగా పనిచేయాలి**
- **పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ (సీతక్క)**



లబ్ధిదారుకు జీరో కరెంట్ బిల్లు అందిస్తున్న మంత్రి సీతక్క

ములుగురూరల్, మార్చి 6 : జీతం కోసం కాకుండా అధికారులు ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందేలా పని చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ డాక్టర్ శబరీశ్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రాతో కలిసి మంత్రి నియోజక వర్గ అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలని, శాశ్వత అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అధికారులందరూ జట్టుగా ఏర్పడి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత, మహిళలకు ఉపాధి కల్పించేలా నూతన ప్రణాళికలు తయారు చేయాలన్నారు. అడవుల వల్ల ఎలాంటి లాభాలు చేకూరుతాయో అటవీ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. డీఆర్‌డీఏ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణిలో ఎక్కువగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో ధరణి మార్గదర్శకాల ప్రకారం పరిష్కారం చూపాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల నూతన భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలల ఆవరణలో అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించి నర్సరీ తరగతులు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అమర్చనున్నట్లు మంత్రి చెప్పారు. నియోజకవర్గంలోని 40 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. మేడారం స్తూపం ప్రాంతంలో పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ములుగు ఏరియా దవాఖానలో వైద్య సిబ్బంది కొరత ఉందని, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య కళాశాలకు ప్రిన్సిపాల్‌ను నియమించనున్నట్లు తెలిపారు. ఐటీడీఏ నూతన భవనం కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. ఏఎన్‌ఎం, జూనియర్ లెక్చరర్ల జీతాలు కొంతకాలంగా పెండింగ్ ఉన్నాయని త్వరలోనే చెల్లించేలా చూస్తానని మంత్రి చెప్పారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించిందన్నారు. మేడారం ప్రాంతంలో శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి పనులు జరగాలని, ముఖ్యంగా కొండాయి వంతెనను రూ.9 కోట్లతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ శబరీశ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసైనవారి కోసం జిల్లా కేంద్రంలో రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, ములుగు, మహబూబాబాద్ అదనపు కలెక్టర్లు శ్రీజ , లెనిన్ వాత్సల్ టోప్పో, మహేందర్‌జీ , ఏటూరునాగారం ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

### గ్యారెంటీలను అమలు చేస్తాం..

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ గ్యారెంటీ పథకాన్ని అమలు చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఫాయివాడలో గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి కాలనీకి చెందిన జన్ను స్వరూప, బోడ రఘుకు జీరో కరెంట్ బిల్లును అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించినట్లు చెప్పారు. మంత్రి వెంట విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్, డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ సాయికృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఏటూరునాగారం/వాజేడు/తాడ్వాయి, మార్చి 6 : మహిళలు ఆర్థికంగా ఎదగాలని జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పుష్పవతి, విజయ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఏటూరునాగారం జడ్పీహెచ్‌ఎస్, వాజేడు మండలం ఎడ్జర్లపల్లి సెక్టార్ మొరుమురు కాలనీ–3 అంగన్‌వాడీ కేంద్రం, తాడ్వాయి మండలకేంద్రంలోని వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏటూరునాగారంలలో సెక్టార్ పరిధిలోని 25 అంగన్‌వాడీ కేంద్రాల టీచర్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంల్లో వారు మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులను తిప్పికొట్టేలా మహిళలు ఓశక్తిగా ఎదగడంతో పాటు, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. 108, 102, 181 లాంటి సేవలను మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలితో పాటు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఆఫ్రీన్‌ను అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో రాజేశ్వరి, సరోజ, లలితాకుమారి, విజయనిర్మల, భవాని, తరంగిణి, పూర్ణ, కష్ణకుమారి, లలిత, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ బండారి జ్యోతి, సఖీ వన్‌స్టాప్ సెంటర్ కౌన్సిలర్ కల్పన, చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ రజిని, అంగన్‌వాడీ టీచర్లు, వీవో లీడర్స్ పాల్గొన్నారు.

# బెడిసికొట్టిన కాంగ్రెస్ వ్యూహం

- **కౌన్సిలర్ హరిబాబు అరెస్ట్‌కు పోలీసుల హైడ్రామా**
- **భారీగా మోహరించిన బీఆర్‌ఎస్ శ్రేణులు**
- **నేడు యథావిధిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక**



కౌన్సిలర్ కొత్త హరిబాబును అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులు

కృష్ణకాలనీ, మార్చి 6 : భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి బుధవారం హైడ్రామా చోటుచేసుకుంది. గురువారం ఎన్నిక ఉండగా బుధవారం తెల్లవారుజామున మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు ఇంటికి పోలీసులు వెళ్లడం చర్చనీయాంశమైంది. హరిబాబు మున్సిపాలిటీకి వెళ్లకుండా ఇతర కేసు సాకుతో పోలీసులు అరెస్ట్ చేసేందుకు సుమారు 5 గంటల పాటు గృహనిర్బంధం చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలి రావడంతో చేసేదేమీ లేక పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన గడువు మేరకు ఈనెల 7న వైస్ చైర్మన్ ఎన్నికకు హాజరుకావాలని 30మంది కౌన్సిలర్లకు భూపాలపల్లి ఆర్డీవో నోటీసులు పంపించారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ కంటే బీఆర్‌ఎస్‌కు కౌన్సిలర్లు ఎక్కువగా ఉండడంతో వైస్ చైర్మన్ పదవిని బీఆర్‌ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. దీంతో అధికార పార్టీ కుట్రలకు తెరలేపింది. ఎన్నిక జరుగకుండా ఉండాలనే దురుద్దేశంతో సంబంధంలేని కేసులో కౌన్సిలర్ హరిబాబును అరెస్టుకు తెరలేపినట్లు సమాచారం.

### గతంలోనూ అధికార పార్టీ కుట్ర

బీఆర్‌ఎస్‌కు చెందిన వైస్ చైర్మన్ కొత్త హరిబాబు డిసెంబర్‌లో తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నిక అనివార్యమవగా కలెక్టర్ జాప్యం చేస్తున్నారని బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించారు. దీంతో ఎన్నికల కమిషన్ ఫిబ్రవరి 13న ఎన్నిక నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. అయితే ఇటీవలే మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఉన్నందున తాను ఎన్నికకు హాజరుకాలేకపోతున్నానని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేయగా ఈసీ ఆమోదించింది. సమావేశాలు పూర్తయినా ఎన్నిక నిర్వహించకపోవడంతో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు మళ్లీ ఈసీని సంప్రదించగా ఈనెల 7న వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలిచ్చింది. దీంతో ఎన్నికకు హాజరుకావాలని కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులకు ఆర్డీవో నోటీసులు పంపారు. బీఆర్‌ఎస్ వైస్ చైర్మన్ పదవిని దక్కించుకునే అవకాశాలు ఉండడంతో ఎలాగైనా తామే పదవిని దక్కించుకోవాలని కుట్ర చేసి కౌన్సిలర్ హరిబాబుపై ఇతర కేసును ముందుకు తీసుకొచ్చి పోలీసులు అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. దీంతో ఆయన అరెస్టు సబబు కాదని బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో పోలీసులు అక్కడి నుంచి వెళ్లడంతో హైడ్రామాకు తెరపడింది. కోరం కోసం కాంగ్రెస్ చేసిన ప్రయత్నం విఫలమైంది. కాగా, పోలీసులు చెప్తున్న కేసులో ఎవరినీ అరెస్టు చేయొద్దని హైకోర్టు స్టే ఇచ్చినట్లు సమాచారం.

## జాతర ఏర్పాట్లు వేగవంతం చేయాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ, మార్చి 6 : కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతర ఏర్పాట్లు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఆలయానికి రాగా ప్రధానార్చకుడు తూపురాని బుచ్చమాచార్యులు, ఆలయ చైర్మన్ ముక్కనూరి భిక్షపతి, ఈవో బిళ్ల శ్రీనివాస్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జాతర బ్రహ్మోత్సవాలు 19నుండి 27వ తేదీ వరకు నిర్వహించనుండగా వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. మొదట సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం ఆశీస్సులతో ఆలయాన్ని రెండో యాదాద్రిగాతీర్చిదిద్దుతానన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో మంగీలాల్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎన్ఎస్ఆర్ సంస్థల ప్రతినిధి నాయినేని సంపత్‌రావు, ఎంపీపీ పున్నం లక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య పాల్గొన్నారు.

### జాతర చైర్మన్‌గా భిక్షపతి

లక్ష్మీనరసింహస్వామి ఆలయ జాతర చైర్మన్‌గా ముల్కనూరి భిక్షపతిని నియమిస్తూ దేవాదాయశాఖ కమిషనర్ ఉతర్వులు జారీ చేశారు. ధర్మకర్తలుగా శ్రీధర్, ఓంకార్, కోటేశ్వర్‌రావు, జోగేందర్, సుదర్శన్,లక్ష్మి, శ్రీనివాసరావు, సంజీవరెడ్డి, తిరుపతిరావు, తిరుపతి, చిన్నరాజిరెడ్డి, కళావతి, సుఖేందర్‌రెడ్డి, బుచ్చమాచార్యులు నియామకమయ్యారు. వారితో బుధవారం ఎమ్మెల్యే సత్యనారాయణరావు ప్రమాణస్వీకరం చేయించారు.



అరెస్టును చూపుతున్న పోలీసులు

## హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్ట్

కాటారం, మార్చి 6ః మండలంలోని రేగులగూడెం జీపీ పరిధి గంగారం క్రాస్ రోడ్డు సమీపంలోని వైన్‌షాపు వద్ద బీరు సీసాలతో పొడిచి ఇద్దరిని తీవ్రంగా గాయపర్చిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గంగారం క్రాస్ రోడ్డు సమీపంలోని తెలంగాణ వైన్స్ పర్మిట్ రూంలో మంగళవారం సాయంత్రం మద్యం తాగడానికి బీమరాజు, సంతోష్, బాలరాజు వెళ్లారు. అదే సమయంలో మల్హర్ మండలం కొండంపేట గ్రామానికి చెందిన కోలకాని సమ్మయ్య, శాత్రాజ్‌పల్లికి చెందిన ముంజం కరుణాకర్ మరికొందరు స్నేహితులతో కలిసి మద్యం కోసం పర్మిట్‌రూంలోకి వెళ్లారు. పక్కపక్కనే టేబుళ్ల వద్ద ఇరు వర్గాలు మద్యం సేవించారు. స్టఫ్ విషయమై బీమరాజు, సమ్మయ్యకు మద్యం మత్తులో ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో బీమరాజు, సంతోష్, బాలరాజు బీరుసీసాలు పగులగొట్టి సమ్మయ్య, కరుణాకర్‌పై దాడికి పాల్పడడంతో తీవ్రగాయాలయ్యాయి. సంఘటన అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. క్షతగాత్రులను వెంటనే తోటి స్నేహితులు భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించారు. కోలకాని సమ్మయ్య ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై–2 సురేశ్ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు లక్ష్మీరాజు, వేణు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాటారం–మంథని రోడ్డు పక్కన గల వెంచర్‌లో ము గ్గురు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు వారిని పట్టుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

### బీఆర్‌ఎస్‌తో పొత్తును స్వాగతిస్తున్నాం

కాటారం, మార్చి 6 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌తో బహుజన సమాజ్‌పార్టీ కలిసి ముందుకెళ్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రాకేశ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో బీఎస్పీ మంథని నియోజకవర్గ సమావేశంలో ఉమ్మడి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని తీర్మాణించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య, జిల్లా అడ్వైజర్ నరేశ్, జిల్లా మహిళా కో–కన్వీనర్ వనిత, జిల్లా కోశాధికారి కందుగుల రాజన్న, రామగిరి, మహాముత్తారం, మహదేవపూర్ మండలాధ్యక్షులు మల్లేశ్, రాజు, అహ్మద్, నాయకులు అమీన్, వినోద్, రాజు పాల్గొన్నారు.

## ఉగాదిలోగా రైతు వేదికల్లో వీసీ సదుపాయం

సీఎం సందేశాన్ని వీక్షించిన అధికారులు, రైతులు



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

ములుగురూరల్/ రేగొండ/ కాటారం/ వాజేడు, మార్చి 6 : వచ్చే ఉగాదిలోపు అన్ని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ఉంటుందనీ, గ్రామాల నుంచే రైతులు ఆన్‌లైన్‌లో తమ పంటలకు సంబంధించి సలహాలు, సూచనలు అందుకోవడం, తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి బుధవారం ఆయన రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. ములుగులో కలెక్టర్ ఇలా త్రిపాఠి, రేగొండలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, కాటారంలోని రైతు వేదికలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు, రైతులతో కలిసి సీఎం సందేశాన్ని వీక్షించారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతు సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమమే రైతు నేస్తమని తెలిపారు. ఆయా రైతు వేదికల్లో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహాముత్తారం జడ్పీటీసీ లింగమల్ల శారద, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, విజయారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి సంజీవరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, మహదేవపూర్ డివిజన్ పరిధి వ్యవసాయ అధికారులు, విస్తరణాధికారులు, రేగొండలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఏవో వాసుదేవారెడ్డి, వాజేడు మండలం పేరూరులో వ్యవసాయ శాఖ అధికారులు శ్రీధర్, గుంటక నర్సింహరావు, నాయబ్ తహసీల్దార్ రాహుల్‌చంద్రవర్మ, ఏఈవో హరీశ్ పాల్గొన్నారు.



వీక్షిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323021

CHANGE OF NAME

I, SYEDA KOUNAIN FATIMA D/o Syed Habeeb Alam Quadri (Father Name), Afshan Ara (Mother Name) etc., Now lately called SYEDA KAUNAIN FATIMA (old Name) D/o Syed Habeeb Alam Quadri, (Father Name) Afshan Ara (Mother Name) Student and R/o H.No. 18-4-12, Urus Chaman Warangal, and solemnly declare.

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



సమావేశంలో మాట్లాడుతున్న బడే నాగజ్యోతి

## అబద్ధాలతో అందలం ఎక్కిన కాంగ్రెస్

ములుగు, మార్చి 6 (నమస్తేతెలంగాణ) : 420 గ్యారంటీలు ఇచ్చి కేవలం 6గ్యారెంటీల పేరుతో ప్రజలను అభ్యపెడుతూ అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అందలం ఎక్కిందని ములుగు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మాట తప్పడం కాంగ్రెస్‌కు పుట్టకతో తెలుసని విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎల్‌ఆర్‌ఎస్‌పై సీతక్క, కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాట మార్చుతూ ప్రభుత్వంలో లేనప్పుడు ఒకలా, ఉన్నప్పుడు మరొకలా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో గెలవడం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి ప్రస్తుతం మాట మార్చడం సరికాదని అన్నారు. ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదని, తాము వారికి అండగా ఉంటామన్నారు. సమావేశంలో తాడ్వాయి మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మల్క రమేశ్, వేములపల్లి భిక్షపతి, గండి కుమార్, లైశెట్టి రవిరామన్, అన్న తిరుపతి పాల్గొన్నారు.

## నేడు మేడిగడ్డకు ఎన్డీఎస్ఏ బృందం

మహదేవపూర్, మార్చి 6 : కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన మేడిగడ్డ(లక్ష్మి) బరాజ్‌ను పరిశీలించేందుకు నేడు (గురువారం) నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) బృందం రానున్నది. రెండు రోజుల పాటు మేడిగడ్డ బరాజ్‌లో సమగ్రంగా అధ్యయనం చేయనుంది. బరాజ్ కుంగుబాటుకు దారితీసిన అంశాలు, నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక సమస్యలు, లోపాలను గుర్తించి పునరుద్ధరణ చర్యలకు సిఫారసు చేసేందుకు ఐదుగురు సభ్యుల కమిటీని ఇటీవల కేంద్ర జలశక్తిశాఖ నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిపుణులు మేడిగడ్డ బరాజ్ వద్ద లోపాలపై అధ్యయనం చేసి సమస్యలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిఫారసుపై నాలుగు నెలలో నివేదికను అందించనున్నారు.

## రామప్పలో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



రామప్పలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ శబరీష్, ఏఎస్పీ సంకీర్త్, అధికారులు

వెంకటాపూర్, మార్చి 6 : రామప్ప దేవాలయంలో ఈ నెల 8 నుంచి నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను ఏఎస్పీ సంకీర్త్, డీఎస్పీ రవీందర్‌లతో కలిసి ఎస్పీ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్యూలైన్లు, గార్డెన్‌లో లైటింగ్, పార్కింగ్, అగ్నిగుండాల ప్రదేశాలను చూశారు. శివరాత్రి జాగరణ సందర్భంగా భక్తులు అధికంగా సంఖ్యలో వస్తారని, వారికి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. కల్యాణ సమయంలో భక్తులకు స్వామివారి దర్శనం త్వరగా కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సీఐ రంజిత్ కుమార్, అర్చకులు, దేవాదాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

## మతిస్థిమితంలేని వ్యక్తిని అప్పగించిన పోలీసులు

మంగపేట, మార్చి 6 : మతిస్థిమితంలేని వ్యక్తిని బుధవారం పోలీసులు అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి.. తాడ్వాయి మండలం బయ్యక్కపేటకు చెందిన కలుము జోగ మతిస్థిమితం లేక 15 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. మంగపేట మండలంలోని మల్లూరు పరిసరాల్లో తిరుగుతుండగా అతడిని చేరదీసి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై గోదరి రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జోగ మతిస్థిమితం లేకుండా తిరుగుతుంటే కొందరు వ్యక్తులు ఇతను చిన్న పిల్లలను ఎత్తుకెళ్లే వ్యక్తి అని వీడియోలు తీసి వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేశారన్నారు. దీనివల్ల ప్రజలు భయాందోళనకు గురై సదరు వ్యక్తిపై భౌతిక దాడులకు పాల్పడే ప్రమాదముందన్నారు. ఇలాంటి వదంతులు సృష్టిస్తే చర్యలుంటాయని ఎస్సై హెచ్చరించారు.

## సామాజికవేత్త రామకృష్ణకు సన్మానం

గోవిందరావుపేట, మార్చి 6 : పస్రా పోలీస్‌స్టేషన్‌లో బుధవారం సామాజిక వేత్త రామకృష్ణను ఎస్సై షేక్ మస్తాన్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మేడారం జాతర బందోబస్తు రీత్యా పీఎస్ పరిధిలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 500 మంది పోలీస్ అధికారులకు, సిబ్బందికి అవసరమైన సేవలను తమ ఆదేశాల మేరకు ఐదు రోజుల పాటు రామకృష్ణ అందించాడన్నారు. ఆయన సేవను అభినందిస్తూ సన్మానించినట్లు తెలిపారు.


## ఐటీఐ విద్యార్థులకు అప్రెంటీస్ మేళా..

భూపాలపల్లి రూరల్, మార్చి 6 : భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐలో కళాశాలలో మార్చి 11న ఆల్‌ట్రేడ్ విద్యార్థులకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళాను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సూరం జగన్మోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పాసైన విద్యార్థులు అప్రెంటీస్ మేళాకు హాజరుకావచ్చని, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు వస్తున్నట్లు చెప్పారు. అర్హులైన విద్యార్థులు www.apprenticeshipindia.gov.in. ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## చిట్యాల సీహెచ్‌సీలో సదరమ్ క్యాంప్

చిట్యాల, మార్చి 6 : మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో బుధవారం సదరమ్ క్యాంపు నిర్వహించారు. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పరిధిలోని దివ్యాంగులు మీ సేవలో స్లాట్లు బుక్ చేసుకున్న వారికి సీహెచ్‌సీ సూపరింటెండెంట్, డీసీహెచ్‌వో జీడి తిరుపతి పర్యవేక్షణలో క్యాంపు నిర్వహించారు. శారీరక, మానసిక, వినికిడి, కంటి చూపు విభాగాల్లో 150 స్లాట్లకు 120 బుక్ కాగా, 114 మంది దివ్యాంగులు హాజరైనట్లు డీపీఎం నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం మంజుల, ఏపీ శ్రీనివాస్, వైద్యులు రాజేశ్, రాజ్‌కుమార్, వెంకటరత్నం, దివ్య పాల్గొన్నారు.

## చిట్యాల సీఐగా మల్లేశ్



చిట్యాల, మార్చి 6 : చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా డీ మల్లేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తామని, ఏదైనా సమాచారం ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావొచ్చని ప్రజలకు సూచించారు. లేదంటే 100కి కాల్ చేయవచ్చన్నారు. అనంతరం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు జంగిలి రమేశ్, సుధాకర్, మాధవ్ గౌడ్, రవికుమార్, సాంబమూర్తి సీఐకి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ ఎస్‌హెచ్‌వోగా రవీందర్

గణపురం, మార్చి 6 : సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ భూపాలపల్లి ఎస్‌హెచ్‌గా (సీఐ)గా గద్ద రవీందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అక్రమాలు జరిగినా తన దృష్టికి తీసుకురావాలని, మహిళలతో గౌరవంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు చేసినా తమకు ఏహెచ్‌టీయూ యూనిట్ 87126 58108 నంబర్‌కు సంప్రదించి, సమాచారం తెలుపాలన్నారు.

## కోటగుళ్లలో పారిశుధ్య పనుల పరిశీలన

గణపురం, మార్చి 6 : మహా శివరాత్రి సందర్భంగా మండలకేంద్రంలోని కోటగుళ్ల ఆలయ ప్రాంగణంలో బుధవారం చేపట్టిన పారిశుధ్య పనులను ఎంపీడీవో ఎల్ భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివకల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి విజేందర్, సిబ్బంది సుభాష్ ఉన్నారు.

## ప్రజా పాలన సేవాకేంద్రం ప్రారంభం

గణపురం, మార్చి 6 : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎల్ భాస్కర్ తెలిపారు. ఈ కేంద్రంలో ఆధార్, కరెంట్ సర్వీస్ నంబర్, గ్యాస్ కన్జ్యూమర్ నంబర్, మొబైల్ నెంబర్ సరి చేసుకొవచ్చన్నారు.